


# కరపత్రం

SINCE 2014

సోమవారం మార్చి 30, 2026 | సంపుటి : 2 | సంచిక : 168 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## 'తల్లిదండ్రుల సంరక్షణ' బిల్లుకు

# తెలంగాణ శాసనసభ ఆమోదం

» తల్లిదండ్రుల సంరక్షణకు చట్టబద్ధ బాధ్యత

» ఉద్యోగులు, ప్రజాప్రతినిధులకు వర్తింపు

» వృద్ధులకు అండగా ఉండే లక్ష్యం

» తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

» కేంద్ర చట్టానికి మించి రాష్ట్ర నిర్ణయం

» బాధ్యత లేకపోతే సామాజిక బహిష్కరణ సూచన



హైదరాబాద్:
'తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత' బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... పిల్లల కోసం తల్లిదండ్రులు తమ శక్తినంతా ధారపోస్తారని, పిల్లలు మాత్రం రెక్కలు వచ్చాక తల్లిదండ్రుల్ని పట్టించుకోవట్లేదని చెప్పారు. వృద్ధ తల్లిదండ్రులకు అండగా నిలవాలనే ఈ చట్టం తీసుకొచ్చినట్లు సభలో వెల్లడించారు." వృద్ధుల కోసం కేంద్రం 2007లో ఒక చట్టం తెచ్చింది. కేంద్ర చట్టం ప్రకారం తల్లిదండ్రులకు రూ.10 వేలకు మించి ఇచ్చే అవకాశం లేదు. సమాజం తలదించుకునేలా కొందరు పిల్లలు వ్యవహరిస్తున్నారు. ఆత్మీయతకు సంబంధించిన అంశంపై చట్టం తీసుకురావడం బాధాకరం. తల్లిదండ్రుల యోగక్షేమాలు చూడని వ్యక్తిని సామాజికంగా బహిష్కరించాలి. తల్లిదండ్రులను చూసుకోలేనివాడు సమాజంలో బతకడానికి వీల్లేదు. ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. ప్రజా ప్రతినిధులకు కూడా చట్టం వర్తిస్తుంది." అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## హౌస్ కమిటీల

# నివేదికలు ఏమయ్యాయి?

- బీఆర్ఎస్ సభ్యుల తీరుపై విమర్శ
- మైనింగ్ కేసుపై సీబీసీఐడీ విచారణ
- సభలో రాద్ధాంతం చేస్తున్నారన్న ఆరోపణ
- ధరణి పేరుతో భూముల కబ్జా విమర్శ
- కౌశిక్‌రెడ్డి తీరుపై ఆగ్రహం
- క్షమాపణ, సస్పెన్షన్ డిమాండ్



హైదరాబాద్:
శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరిస్తున్న తీరును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తప్పుబట్టారు. రాఘవ కన్‌స్ట్రక్షన్ వ్యవహారంపై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభలో నిరసన కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సభా సంప్రదాయాలు తెలిసిన కేటీఆర్, హరీశ్‌రావు కూడా దారుణంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మైనింగ్ అక్రమాలపై అడిగిన వెంటనే సీబీసీఐడీ విచారణకు ఆదేశించామన్నారు.బీఆర్ఎస్ పాలనలో వేసిన మూడు హౌస్ కమిటీల నివేదికలు ఏమయ్యాయని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. గతంలో పలువురిని బ్లాక్‌మెయిల్ చేసి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారన్నారు. ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేయడం సరికాదని.. సభ హుందాతనాన్ని కాపాడాలని కోరారు. సభలో ప్రజాసమస్యలపై చర్చ జరగకూడదని రాద్ధాంతం చేస్తున్నారన్నారు. గతంలో ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని భూములు లాక్కున్నారని.. వందలాది ఎకరాలు కబ్జా చేసిన వ్యవహారంపై హౌస్ కమిటీ వేయాలన్నారు.

మిగతాది 2లో




## తెలంగాణ అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

హైదరాబాద్:
అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్ చేస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. రెండు రోజుల పాటు సభ నుంచి సస్పెన్షన్ చేశారు. కేటీఆర్,హరీష్‌రావు, కృష్ణారావు, మహిపాల్‌రెడ్డి పద్మారావు, చింతా ప్రభాకర్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మర్రి రాజశేఖర్‌రెడ్డి,సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లను సస్పెండ్ చేశారు. బడ్జెట్‌పై చర్చను అడ్డుకుంటున్నారంటూ స్పీకర్ చర్యలు చేపట్టారు.



## మణికొండలోని అపార్ట్‌మెంట్‌లో అగ్ని ప్రమాదం

మణికొండ:
రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికొండలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. రిద్ధీస్ గ్రాండియర్ అపార్ట్‌మెంట్ మూడో అంతస్తులోని ఓ ఫ్లాట్‌లో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో అపార్ట్‌మెంట్‌లోని వాళ్లంతా భయాందోళనలకు గురయ్యారు. ఫ్లాట్‌లోని వాషింగ్ మెషీన్‌కు షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. ప్రమాదాన్ని గమనించిన యజమాని తన భార్య, ఇద్దరు పిల్లల్ని వెంటనే బయటకు తీసుకెళ్లడంతో వారికి ప్రమాదం తప్పింది.

## 'కాంగ్రెస్-బీఆర్ఎస్ ఒక్కటే'

- రేవంత్--కేటీఆర్ స్నేహంపై విమర్శ
- కేసులపై విచారణ ఎందుకు లేదు?
- కాళేశ్వరమే టార్గెట్ అంటూ విమర్శ
- హరీష్‌పై కసి.. కేటీఆర్‌కు సడలింపు?
- ఎన్నికల్లో కలిసే ప్లాన్ ఆరోపణ



హైదరాబాద్:
కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని పునరుద్ఘాటించారు కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్. ముఖ్యమంత్రి రేవంత్‌కు కేటీఆర్ అంటే ప్రేమని, అందుకే ఈ కార్ రేస్, విద్యుత్ కొనుగోలు, ఫామ్ హౌస్, ఫోన్ ట్యాపింగ్ కేసులపై విచారణ ఎందుకు జరపడం లేదని ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి మాట్లాడిన బండి సంజయ్.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి కాళేశ్వరంపై విచారణ ఒక్కటే కనబడుతోందని విమర్శించారు.హరీష్ రావు మీద ఉన్న కసి కేటీఆర్ మీద ఎందుకు తగ్గిందన్నారు బండి సంజయ్. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి పోటీ చేసే ప్రయత్నాలు ఇద్దరి మధ్య జరుగుతున్నాయని, కేటీఆర్‌ను కవితను కలిపే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేటీఆర్‌కు, రేవంత్‌కు మధ్య రహస్య ఒప్పందాలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు.




## కాంగ్రెస్‌వి డైవర్షన్ పాలిటిక్స్: తలసాని శ్రీనివాస్

- కాంగ్రెస్ దారి మళ్లింపు రాజకీయాల ఆరోపణ
- పొంగులేటి అంశం పక్కన పెట్టారన్న విమర్శ
- సీఎం కులాల ప్రస్తావనపై అభ్యంతరం
- ఇతర పార్టీ నేతలకు సభలో అవకాశం?
- దళితులకు నిజంగా న్యాయం జరిగిందా?
- భట్టి విక్రమార్కను సీఎం చేయాలన్న డిమాండ్

హైదరాబాద్:
కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. మంత్రి పొంగులేటి అంశంపై సభా సంఘం వేయాలని ప్రతిపక్ష హోదాలో డిమాండ్ చేస్తే..




## సీఎం తమ్ముడు, బావమరిదిపై విచారణకు సిద్ధమా? - హరీశ్‌రావు సవాల్

- సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్
- నా కుటుంబంపై విచారణకు నేను సిద్ధం
- పొంగులేటి వ్యవహారంపై ఆరోపణలు
- సీఎం--పొంగులేటి లావాదేవీలపై విమర్శ
- సభా సంఘానికి భయపడుతున్నారన్న ఆరోపణ
- భూముల బేరాలపై సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్:
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు సవాల్ విసిరారు. "నా బావమరిది, తమ్ముడిపై సీఎం ఆరోపణలు చేశారు. సీఎం తమ్ముడు, బావమరిదిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. నా బావమరిది, తమ్ముడిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధం. సీఎం తమ్ముడు, బావమరిదిపై వచ్చిన ఆరోపణలపై విచారణకు సిద్ధమా?



## 'ఎండాకాలం.. శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేత'

» ఎండాకాలం దృష్ట్యా ఉత్పత్తి నిలిపివేత నిర్ణయం

» నీటి ఎద్దడి కారణంగా కీలక నిర్ణయం

» 86% ప్రజలకు సన్నబియ్యం పంపిణీ

» 1.6 కోట్లకు రేషన్ కార్డులు

» డొమెస్టిక్ సిలిండర్ల కొరత లేదు

» కమర్షియల్ సిలిండర్ల కొరత తాత్కాలికం

» కృష్ణా బేసిన్‌పై ఫోకస్

» దిండి ప్రాజెక్ట్ 2 ఏళ్లలో పూర్తి లక్ష్యం

» ఇరిగేషన్‌లో అన్యాయం ఉండదన్న హామీ

హైదరాబాద్:
తెలంగాణ శాసన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ప్రకటన చేశారు

## తల్లిదండ్రుల సంరక్షణ బిల్లు చరిత్రాత్మకం: ఎమ్మెల్యే కూనంనేని




తల్లిదండ్రుల సంరక్షణ బిల్లు చరిత్రాత్మకమైనదన్నారు ఎమ్మెల్యే కూనంనేని. ఆధునిక సమాజంలో నిరాదరణకు గురౌతున్న తల్లిదండ్రుల సంరక్షణకు తీసుకొచ్చిన బిల్లుపై ఆదివారం అసెంబ్లీలో చర్చ జరిగింది.



## నిధుల కోసం మంత్రులు, సీఎం చుట్టూ తిరగాలా?: రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్:
మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులు ఇవ్వడం లేదని ఆక్షేపించారు. మంత్రుల నియోజకవర్గంలో మాత్రమే బిల్లులు వస్తున్నాయని, ప్రభుత్వం అంటే మంత్రులు మాత్రమే కాదని వ్యాఖ్యానించారు. నిధుల కోసం మంత్రులు, సీఎం చుట్టూ తిరగాలా? అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని, ప్రభుత్వం ఏం చేసినా.. ఖమ్మం జిల్లాకే వెళ్తున్నాయన్న టాక్ ఉందని అన్నారు. సీఎం తన సొంతనియోజకవర్గం కొడంగల్‌ను అభివృద్ధి చేసుకున్నట్లు.. మునుగోడులో చేసుకోవాలని ఉండదా? అని నిలదీశారు. మధిర, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకే లిఫ్ట్‌లన్నీ తరలిస్తున్నారని ఆరోపించారు. " ప్రజలకు న్యాయం చేయకపోతే నేను ఈ పదవిలో ఉండటానికి అనర్హుడ్ని. రెండున్నరేళ్లుగా మనోవేదనతో రగిలిపోతున్నా. ఇప్పుడు అవకాశం వచ్చింది.. మాట్లాడుతున్నా. ప్రాంతాలు, నియోజకవర్గాలపై వివక్ష చూపొద్దు" అని రాజగోపాల్‌రెడ్డి హితవు పలికారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం మార్చి 30, 2026

# తల్లిదండ్రుల సంరక్షణ బిల్లు చరిత్రాత్మకం: ఎమ్మెల్యే కూనంనేని

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ.. బిల్లు చిన్నదే అయినా దాని వెనక ఆత్మ.. ఆర్ద్రత చాలా గొప్పదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ఉద్యోగస్తుల తల్లిదండ్రుల అంశమే కాకుండా.. సమాజంలో మార్పు రావడానికి , నైతికపరమైన అంశాల్లో మార్పు వచ్చే విధంగా వ్యక్తగత జాగ్రత్తలతో పాటు , పాఠ్యాంశాల ద్వారా చైతన్యం వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత సమాజంలో అమెరికన్?, యూరోపియన్? కల్చర్? మనపై చాలా ఉంది.. పెళ్లిళ్లు అయిన వెంటనే తల్లిదండ్రులను వదిలిపెట్టి సంపాదన, వ్యక్తిగత అభివృద్ధిపై దృష్టిపెడుతున్నారు. ఉమ్మడికుటుంబం భావన సమాజంలో తగ్గింది. ఇలాంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని సమాజంలో మార్పుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కూనంనేని కోరారు.

# కాంగ్రెస్‌వి డైవర్షన్ పాలిటిక్స్: తలసాని శ్రీనివాస్

మొదటి పేజీ తరువాయి

ఆ అంశాన్ని వదిలేసి సీఎం కులాల ప్రస్తావన తీసుకొచ్చారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కడియం శ్రీహరి, దానం నాగేందర్ ఏ పార్టీ సభ్యులని వారికి మాట్లాడే అవకాశం ఇచ్చారని ప్రశ్నించారు. వాళ్లు ఏ పార్టీ వాళ్లో చెప్పాలని మాత్రమే కౌశిక్‌రెడ్డి అడిగారని అన్నారు. ముగ్గురు నలుగురు దళిత నేతలకు పదవులు ఇచ్చినంత మాత్రాన.. దళితులందరికీ న్యాయం జరిగిపోదని, వారి జీవన పరిస్థితులు మెరుగుపరిచేందుకు తీసుకుంటున్న చర్యలేంటని నిలదీశారు. దళితులపై అంత గౌరవమే ఉంటే.. ఉపముఖ్యమంత్రిగా ఉన్న భట్టి విక్రమార్కను సీఎం చేయాలని డిమాండ్ చేశారు.

# సీఎం తమ్ముడు, బావమరిదిపై విచారణకు సిద్ధమా?

మొదటి పేజీ తరువాయి

హౌసింగ్ కమిటీ కాదు.. సీబీసీఐడీ కాదు.. సిట్టింగ్ జడ్జితో విచారణ చేయిద్దాం హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణకు నేను సిద్ధం.. సీఎం సిద్ధమా? పొంగులేటిని కాపాడేందుకు వంద అబద్ధాలు ఆడి రేవంత్‌రెడ్డి దొరికిపోయారు. ఏ పని కోసం నేనెప్పుడూ పొంగులేటికి ఫోన్ చేయలేదు. పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని అందరికీ అర్థమైంది. తప్పు జరిగిందని సీఎం, మంత్రి అసెంబ్లీలోనే ఒప్పుకొన్నారు. సీఎం, పొంగులేటి మధ్య లావాదేవీలు ఉంటాయి. వాళ్లు భూములను చెరిసగం పంచుకుంటారు. సభా సంఘం వేస్తే అన్నీ బయటకు వస్తాయని భయపడుతున్నారు. కోటి ఎకరాలు నిషేధిత జాబితాలో చేర్చి బేరం కుదిరితే తొలగిస్తున్నారు” అని హరీశ్‌రావు ఆరోపించారు.

# ‘ఎండాకాలం.. శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేత’

మొదటి పేజీ తరువాయి

ఎండాకాలంలో నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సన్నబియ్యం కార్యక్రమం మొదలుపెట్టి ఏడాది అవుతోందని చెప్పారు. 86 శాతం ప్రజలకు (3 కోట్ల 36 లక్షల మందికి) సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోటి 60 లక్షల జనాభాకు రేషన్ కార్డులు ఇస్తుందని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో డొమెస్టిక్ సిలిండర్ల కొరత లేదని, కమర్షల్ సిలిండర్ల కొరత ఉందని తెలిపారు. కొన్ని రోజుల్లో కమర్షియల్ సిలిండర్ల కొరత కూడా తగ్గుతుందని చెప్పారు.మరోవైపు, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి ఉత్తమ్ కుమార్ స్పందించారు. ‘కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా బేసిన్ పై ఫోకస్ పెట్టింది. దిండి ప్రాజెక్ట్ వచ్చే రెండేళ్లలో పూర్తి చేయబోతున్నామని హామీ ఇస్తున్నా. గత ప్రభుత్వం చేసిన లోన్స్ వల్ల ఇప్పుడు సమస్య ఏర్పడింది. 97 వేల కోట్ల రూపాయలను గత ప్రభుత్వం ఇరిగేషన్ పై ఖర్చు చేసింది.

కాళేశ్వరం – పాలమూరు ప్రాజెక్ట్ పై మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్ట్ పై ఒక్క ఎకరా కొత్త ఆయకట్టు రాలేదు. పెండింగ్ ప్రాజెక్టులపై ఎమ్మెల్యేలందరికి న్యాయం చేసేలా ముందుకు వెళ్తున్నాం. ఇరిగేషన్ శాఖలో ఎవ్వరికీ అన్యాయం జరగదు. ఎమ్మెల్యేలు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు. ప్రాజెక్ట్ ల భూ సేకరణ కోసం 5వేల కోట్ల రూపాయల బడ్జెట్ లో పెట్టాం’ అని అన్నారు.

# తెలంగాణ అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

మొదటి పేజీ తరువాయి

**ఎథిక్స్ కమిటీకి పాడి కౌశిక్ వ్యవహారం..**

తెలంగాణ అసెంబ్లీని కౌశిక్‌రెడ్డి వ్యవహారం కుదిపేసింది. సభలో కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై ఎథిక్స్ కమిటీకి స్పీకర్ సిఫారసు చేశారు. కౌశిక్ వ్యవహారాన్ని బీఆర్ఎస్ సమర్థిస్తుందా? అంటూ సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. సీనియర్ ఎమ్మెల్యే పట్ల కౌశిక్ ప్రవర్తన సరికాదని.. ఎథిక్స్ కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని రేవంత్ డిమాండ్ చేశారు.

కడియం శ్రీహరి నిబద్ధత, నిజాయితీ ని ఈ దేశంలో ఎవరూ ప్రశ్నించలేరు. కడియం శ్రీహరి అవినీతి మచ్చలేని నేత. కడియం శ్రీహరి విషయంలో మీ సభ్యులు వ్యవహరించిన తీరును కేటీఆర్, హరీష్ రావు సమర్థిస్తున్నారా?. కడియం శ్రీహరికి జరిగినట్లే రేపు కేసీఆర్‌కు జరిగితే సమర్థిస్తారా?. సభకు కుస్తీల పోటీకి రాలేదు. సభలో కూర్చుంటే బిఆర్ఎస్ సభ్యులను కొనసాగించండి. లేదంటే ఈ రెండు రోజులు సస్పెండ్ చేయండి. కౌశిక్ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలి” అని స్పీకర్‌ను రేవంత్‌రెడ్డి కోరారు.

# హౌస్ కమిటీల నివేదికలు ఏమయ్యాయి?

మొదటి పేజీ తరువాయి

**కౌశిక్‌రెడ్డి తీరుపై కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆగ్రహం**

శాసనసభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తీరుపై కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి విషయంలో కౌశిక్‌రెడ్డి ప్రవర్తించిన తీరును వారు తప్పుబట్టారు. కడియం శ్రీహరికి ఆయన క్షమాపణలు చెప్పాలని.. సభ నుంచి సస్పెండ్ చేయాలని మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు.

# ఫుట్‌బాట్ క్రీడాకారిణి పట్ల అసభ్య ప్రవర్థన పోలీసుల కేసు నమోదు

:జాతీయ స్థాయిలో ఫుట్‌బాల్ ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకున్న క్రీడాకారిణితో కొందరు వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తించారు. కుక్క విషయంలో మొదలైన గోడవ చివరకు క్రీడాకారిణి కుటుంబానికి ప్రాణభయంగా మారింది. కొందరు మందుబాబులతో క్రీడాకారిణికి కుక్క విషయంలో గొడవ జరిగింది. దీంతో వారు ఆమెను వేధించడం ప్రారంభించారు. హయత్ నగర్ పరిధిలో నివసిస్తున్న ఆమె ఇంటిపై దాడి చేశారు. ఇంట్లోకి చొరబడి క్రీడాకారిణి, ఆమె చెల్లెళ్లతో అసభ్యంగా ప్రవర్తించారు.

## ఆర్‌బిఎల్ కుంభకోణంలో 139 కోట్ల లావావేవీలు

# 13మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

**– సైబర్ నేరగాళ్లతో చేతులు కలిపిన బ్యాంక్ సిబ్బంది**

కరీంనగర్ కేంద్రంగా సాగుతున్న ఒక భారీ అంతర్జాతీయ సైబర్ నేరాల నెట్‌వర్క్‌ను కరీంనగర్ పోలీసులు ఛేదించారు. స్థానిక ఆర్‌బిఎల్ బ్యాంకును వేదికగా చేసుకుని సుమారు 139 కోట్ల రూపాయల మేర అక్రమ లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. 'ఆపరేషన్ క్రాక్ డౌన్'లో భాగంగా సాగించిన ఈ విచారణలో మ్యూల్ అకౌంట్ల ద్వారా సాగుతున్న ఈ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఈ కేసులో ఇప్పటివరకు బ్యాంకు సిబ్బందితో సహా మొత్తం 13 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మోసంలో విస్తుపోయే నిజం ఏమిటంటే, సాక్షాత్తు బ్యాంకు మేనేజర్ , క్యాషియర్ నేరగాళ్లతో చేతులు కలిపారు. సైబర్ నేరగాళ్లు వివిధ ప్రాంతాల్లో బాధితుల నుండి కొట్టేసిన సొమ్మును ఈ బ్యాంకులోని కరెంట్ అకౌంట్లలోకి మళ్లించేవారు. నిందితులకు సహకరించినందుకు గాను బ్యాంకు సిబ్బంది భారీగా లబ్ది పొందినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నిందితులు సుమారు 2,000 మందితో ఒక పెద్ద నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసి, కమిషన్ల ఆశ చూపి సామాన్య ప్రజల పేరుతో ఖాతాలను తెరిపించారు. ప్రతి లక్ష రూపాయల లావాదేవీకి అకౌంట్ హోల్డర్‌కు రూ. 2,000 కమిషన్ ఇస్తూ, వారి ఖాతాలను కేవలం ఒక ముసుగులా వాడుకున్నారు. బ్యాంకులోని కరెంట్ అకౌంట్ల ద్వారా జరిగిన ఈ వందల కోట్ల లావాదేవీలు పోలీసులకు అనుమానం కలిగించాయి. ఖాతాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించగా, దేశవ్యాప్తంగా జరిగిన సైబర్ నేరాల సొమ్ము ఇక్కడికే చేరుతున్నట్లు నిర్ధారణ అయింది. ఈ అక్రమ సొమ్ము కేవలం దేశానికే పరిమితం కాకుండా చైనా , దుబాయ్ వంటి దేశాలకు కూడా మళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఆర్‌బిఎల్ బ్యాంకుతో పాటు నగరంలోని మరో రెండు మూడు ప్రైవేట్ బ్యాంకుల్లో కూడా ఇదే తరహా అక్రమాలు జరుగుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ప్రస్తుతం అరెస్ట్ అయిన 13 మంది నిందితులను విచారిస్తున్న పోలీసులు, ఈ చైన్ నెట్‌వర్క్‌లో ఉన్న మరికొంత మంది కీలక వ్యక్తుల కోసం గాలిస్తున్నారు. ప్రజలు తమ బ్యాంకు ఖాతాలను ఇతరులకు వాడటానికి ఇచ్చి అనవసరమైన చిక్కుల్లో పడకూడదని, తక్కువ శ్రమతో వచ్చే అదనపు ఆదాయం వెనుక పెద్ద మోసాలు ఉండవచ్చని కరీంనగర్ పోలీస్ యంత్రాంగం హెచ్చరిస్తోంది. 'ఆపరేషన్ క్రాక్ డౌన్' ద్వారా ఈ నెట్‌వర్క్ మూలాలను పూర్తిగా ఛేదిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.

## బెంగాల్లో గెలిచాక ఢిల్లీలో పాగా వేస్తాం

# మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పై పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేశారు. ముర్షిదాబాద్లో శుక్రవారం రామనవమి శోభాయాత్ర జరుగుతున్న సమయంలో ఘర్షణలు చోటుచేసుకోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. పశ్చిమబెంగాల్‌ను ధ్వంసం చేయాలని చూస్తే బీజేపీ దేశంలో అధికారం కోల్పోవడం ఖాయమని అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ఢిల్లీని స్వాధీనం చేసుకోవడానికి అన్ని రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు వెళ్తానని చెప్పారు. పశ్చిమ బెంగాల్‌లోని రాణిగంజ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఇళ్ల పైకి బుల్డోజర్లను ప్రయోగించి ప్రజలందరినీ బయటకు గెంటేస్తారని మమత ఓటర్లను హెచ్చరించారు. తమ గెలుపు కోసం దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటూ బీజేపీ నేతలు అన్ని హద్దులను దాటుతున్నారని మండిపడ్డారు. ఆ పార్టీ ఆదేశాల మేరకే ఎన్నికల సంఘం రాష్ట్రంలో ఎలక్షన్స్‌కు ముందు హడావిడిగా 'సర్' ప్రక్రియ చేపట్టిందని ఆరోపించారు. ఓటరు జాబితా నుంచి బెంగాలీ ఓటర్లను తొలగించడానికి ఎన్నికల కమిషన్‌ను బీజేపీ పావులా వాడుకుంటోందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఉనికి లేకుండా చేయడం, ఆ పార్టీ నుంచి దేశాన్ని రక్షించడమే తృణమూల్ కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమన్నారు. రాణిగంజ్‌లోని పర్వత ప్రాంతాల్లో తరచూ కొండచరియలు విరిగిపడుతుండడం వల్ల అక్కడి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని మమత ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి ప్రమాదకర ప్రాంతాలను విడిచిపెట్టి.. సురక్షిత ప్రాంతాలకు వెళ్లే వారికి తమ ప్రభుత్వం గృహవసతితోపాటు రూ.10 లక్షల ఆర్థికసాయం అందిస్తుందని హామీ ఇచ్చారు. బెంగాల్‌లో గెలువగానే దేశంలోని ఇతర రాజకీయ పార్టీలతో కలిసి కేంద్రంలో బీజేపీని గద్దె దించుతానని హెచ్చరిక చేశారు.

# నాసిరకం ఉస్మానియా బిస్కట్ల తయారీ టాస్క్‌ఫోర్స్ టీయ్ దాడి: వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్‌లో కొందరు వ్యక్తులు నాసిరకం ఉస్మానియా బిస్కెట్లు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్నారు. ఇప్పటికే అలాంటి ఓ పరిశ్రమను పోలీసులు సీజ్ చేశారు. తాజాగా మరో ఫ్యాక్టరీని కూడా సీజ్ చేశారు. హైదరాబాద్‌లోని కేడీ కాలనీ పరిధిలో ఎటువంటి అనుమతులూ లేకుండా, అపరిశుభ్ర వాతావరణంలో నడుస్తున్న ఉస్మానియా బిస్కెట్ల తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. భారీ మొత్తంలో నిల్వ ఉంచిన బేకరీ ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. అహ్మద్ రజా అనే వ్యక్తి పూర్తి అపరిశుభ్ర వాతావరణంలో, నాసిరకం ముడి సరుకులతో ఉస్మానియా బిస్కెట్లను తయారు చేస్తున్నాడు. ఉత్పత్తులను నగరంలోని వివిధ కిరాణా షాప్‌లు, హోటళ్లు, బేకరీలు, కేఫ్‌లకు సరఫరా చేస్తున్నాడు . ఈ విషయం తెలుసుకున్న టాస్క్‌ఫోర్స్ టీమ్ అతడి తయారీ కేంద్రంపై దాడి చేసింది. అక్కడ ఉన్న యంత్రాలను, ముడి పదార్థాలను, ఉత్పత్తులను స్వాధీనం చేసుకుంది. అహ్మద్ రజాను అరెస్ట్ చేసింది.

# గుంటూరు జిజిమెచ్ నుంచి ఖైదీ పరార్

గుంటూరులోని జీజీహెచ్ నుంచి ఓ రిమాండ్ ఖైదీ పరారయ్యాడు. తెనాలి వన్ టౌన్ పీఎస్ పరిధిలో అజిత్ కుమార్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. రిమాండ్ కోసం రేపల్లె సబ్ జైల్‌కు తరలించారు. అనారోగ్య కారణాలతో మూడ్రోజుల క్రితం జీజీహెచ్‌కు తీసుకువచ్చారు. చికిత్స పొందుతూ పోలీసుల కళ్లు కప్పి నిందితుడు పరారయ్యాడు. అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గతంలోనూ ఒంగోలులో పోలీసుల కళ్లుకప్పి అజిత్ కుమార్ తప్పించుకున్నట్లు సమాచారం.

# భూములు లాక్కుంటే చూస్తూ కూర్చోవాల?: సబిత

ప్రజలకు నష్టం జరిగితే.. ఆరు నూరైనా అడ్డుకొని తీరుతామని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మమ్మల్ని సామాజిక బహిష్కరణ చేస్తారని సీఎం అంటున్నారని, ఆయన మాటలకు భయపడేది లేదని చెప్పారు. రెండేళ్లు ఆగితే ప్రజలే కాంగ్రెస్‌ను బహిష్కరిస్తారని విమర్శించారు. మూసీ ప్రక్షాళన పేరుతో 10 వేల ఇళ్లను కూల్చే ప్రయత్నం చేస్తున్నారు. మూడు వేల ఎకరాలు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. మేం మూసీకి వ్యతిరేకం కాదు.. ప్రభుత్వం దోపిడీకి వ్యతిరేకం. ఇళ్లు, భూములు లాక్కుంటుంటే మేం చూస్తూ కూర్చోవాలా? ప్రజల కోసం కోర్టులకే కాదు.. ఎంత దూరమైనా వెళ్తాం అని సబితా ఇంద్రారెడ్డి అన్నారు.

# పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య

సంగారెడ్డి జిల్లా కంది మండలం జులకల్‌లో శనివారం దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు పిల్లలకు విషమిచ్చిన తల్లి.. తానూ ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతులను మమత (28), కుమారుడు మణికంఠ (5), కుమార్తె ప్రళయ (4) గుర్తించారు. వివరాల్లోకి వెళ్తే.. ఈ ఏడాది జనవరిలో రోడ్డు ప్రమాదంలో మమత భర్త మృతి చెందాడు. భర్త చనిపోయడాని మనస్తాపానికి గురైన మమత పిల్లలతో కలిసి ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు జులకల్ చేరుకొని వివారాలు సేకరిస్తున్నారు.

# అమరావతి ఐదుకోట్ల ఆంధ్రుల గౌరవ ప్రతీక అసెంబ్లీ తీర్మానం చేయండం గర్వకారణం

ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో చరిత్రాత్మక తీర్మానం చేయడం పట్ల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక తీర్మానం మాత్రమే కాదని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా నెలకొన్న అనిశ్చితికి తెరదించుతూ, అమరావతిని శాశ్వత రాజధానిగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు.ఇవాళ్టి తీర్మానం ద్వారా రాజధాని నిర్మాణానికి ఉన్న అన్ని న్యాయపరమైన, పరిపాలనాపరమైన అడ్డంకులు తొలగిపోతాయని, ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత పక్రియ పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాజధాని కోసం భూములిచ్చిన అమరావతి రైతుల పోరాటం, వారి త్యాగం వృథాగా పోదని ఈ తీర్మానం నిరూపించిందన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం, అభివృద్ధిని ఇక్కడి నుంచే పరుగులు పెట్టిస్తామని, కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు, ఐటీ హబ్‌లు, పారిశ్రామికాభివృద్ధి ద్వారా అమరావతిని ప్రపంచపటంలో నిలుపుతామన్నారు. రాజధానిపై స్పష్టత రావడంతో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు కేరాఫ్ అడ్రస్‌గా మారబోతోందని చెప్పారు. పారిశ్రామికవేత్తలు ధైర్యంగా ముందుకొచ్చి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# అమరావతి తీర్మనాం హర్షణీయం 11 స ఈట్లు ఇచ్చినా జగన్‌కు బుద్ది రాలే

**– జమాజీమంత్రి దేవినేని ఉమ విమర్శలు**

అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ శాసనసభలో తీర్మానం చేయటం చారిత్రాత్మక నిర్ణయమని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఐదు కోట్ల మంది ఆంధ్రుల ఆకాంక్షను నేరవేర్చిందని పేర్కొన్నారు. అసెంబ్లీకి గైర్హాజరుతో అమరావతిపై వైసీపీ కుట్రకోణం బయటపడిందని అన్నారు. శనివారం దేవినేని ఉమా మీడియాతో మాట్లాడుతూ.. 'అధికారం వ్యామోహం తప్ప వైసీపీకి రాష్ట్ర ప్రయోజనాలు పట్టవు. ఐదేళ్లు కుట్రలు, కుతంత్రాలతో ప్రజారాజధానిపై విషం చిమ్మారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా ఇంకా జ్ఞానోదయం కాని వైసీపీకి రాజకీయపార్టీగా ఉండే అర్హత లేదు. పార్టీ పెట్టిన 9నెలలో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం. ఎన్నో ఆటుపోటులను తట్టుకుంటూ 44 ఏళ్లుగా నిలబడ్డ చరిత్ర టీడీపీది' అని అన్నారు.కాగా, రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానాన్ని ఏపీ ప్రభుత్వం కేంద్రానికి పంపింది. కేంద్ర హోం శాఖ మంత్రి, రాజ్యసభ చైర్మన్, లోక్‌సభ స్పీకర్‌కు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీర్మానాన్ని పంపించారు.

# చలో హైదరాబాద్‌కు ఆశాల పిలుపు

**– ఎక్కడిక్కడే పోలీసుల అరెస్ట్**

చలో హైదరాబాద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అరెస్టులకు పాల్పడ్డారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం నుంచి ఇందిరాపార్క్ వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించేందుకు బీఆర్‌టీయూ నేతలు, ఆశావర్కర్లు ముందస్తుగా అనుమతులు తీసుకున్నారు. కానీ ర్యాలీకి పర్మిషన్ ఇచ్చినట్లే ఇచ్చి బీఆర్‌టీయూ ఆశావర్కర్లను అక్రమంగా అరెస్టు చేసారు.బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్; కార్యదర్శి మారయ్యను అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఆశావర్కర్లు ఎక్కడికక్కడ అరెస్టు చేసారు. పోలీసుల తీరుపై ఆశావర్కర్లు, బీఆర్‌టీయూ నేతలు మండిపడుతున్నారు. ధర్నాకు అనుమతులు ఇచ్చిన తర్వాత ఎందుకు అరెస్టు చేస్తున్నారని పోలీసులను నిలదీస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు దక్కుతున్న గౌరవమిదేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి తీరుతామని స్పష్టం చేశారు.

# బస్సును ఢీకొన్న కంటెయినర్

వైరా పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. భద్రాచలం వెళ్తున్న ఖమ్మం బస్సును కంటైనర్ లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో 25 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి వచ్చిన పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

# ఏడాది చివరికి ఉడాన్ యాత్రి కెఫేలు

**– కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్**

ఈ ఏడాది చివరి నాటికి అన్ని విమానాశ్రయాల్లో 'ఉడాన్ యాత్రి కెఫేలు' అందుబాటులోకి వస్తాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఇప్పటికి 13 విమానాశ్రయాల్లో ఉన్నాయని, ఆదివారం రాజ్‌కోట్ వేదికగా మరో 11 విమానాశ్రయాల్లో ప్రారంభిస్తామని అన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. రాజ్‌కోట్, ఛండీగఢ్, ఇండోర్, జమ్ము, పట్నా, అమృత్‌సర్, వారణాసి, గ్వాలియర్, అగర్తలా, జయపుర, లఖ్‌నవూ విమానాశ్రయాల్లో ఉడాన్ యాత్రి కేఫేలు ప్రారంభిస్తామన్నారు.50 విమానాశ్రయాల్లో ఉచిత వైఫై సౌకర్యం ప్రారంభించనున్నట్లు తెలిపారు. 10 ఎయిర్‌పోర్టుల్లో కిడ్స్ జోన్‌లు, 16 విమానాశ్రయాల్లో ÷÷–లైబ్రరీ వసతిని కేంద్రం అందుబాటులోకి తీసుకురానుంది. 11 విమానాశ్రయాల్లో స్థానిక ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తోంది. ఉడాన్ 2.0 కింద అన్ని ప్రధాన ఎయిర్‌పోర్టుల నుంచి చిన్న విమానాశ్రయాలను అనుసంధానం చేస్తోంది.

# సింగరేణి కోల్ బెల్ట్ ప్రతిభావంతులకు నల్లవజ్రం కీర్తి పురస్కారాలు

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మార్చి 29:** సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో పలు రంగాలలో ప్రతిభావంతులను గుర్తించి హైదరాబాద్ తారా ఆర్ట్స్ అకాడెమీ నల్లవజ్రం కీర్తి పురస్కారం, ఉగాది పురస్కారాలను అందజేయడం ప్రశంసనీయమని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంకె రాజేష్ ను అతిథులు అభినందించారు. తారా ఆర్ట్స్ అకాడెమీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి, ఆదివారం స్థానిక మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఉగాది కళోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సినీ సంగీత దర్శకులు ఘంటాడి కృష్ణ, ఎన్సీపీ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ మేకల శ్రీధర్ యాదవ్, సాంస్కృతిక సారథి రాష్ట్ర బాధ్యులు అంతడుపుల నాగరాజు, టీవీ డ్యాన్సర్ వర్షిణీ, ఇతర అతిథులు మాట్లాడారు. ప్రతి రంగంలోనూ విశేష సేవలందిస్తున్న వారు తమ సేవలకు గుర్తింపుగా ఒక చిన్న ప్రశంస కోరుకోవడం సహజమని, రాష్ట్ర వ్యాప్తంగా కోల్ బెల్ట్ విస్తరించి ఉన్న ప్రాంతాలలో




సింగరేణి సంస్థతో బంధం, అనుబంధం ఉన్న కవులు, కళాకారులు, రచయితలు, క్రీడాకారులు, పాత్రికేయులు, వైద్యులు, న్యాయవాదులు, తదితర రంగాలవారికి అవార్డులు అందజేయడం ప్రశంసనీయమన్నారు. దేశ, విదేశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న తారా ఆర్ట్స్ అకాడెమీ గోదావరిఖని వేదికగా 2021, 2023, 2026 లో కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. కాగా కార్యక్రమానికి ముందు అతిథులు, పురస్కార గ్రహీతలకు నిర్వాహకులు మంగళ వాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షులు సంకె రాజేష్ అధ్యక్షత వహించగా, పలు రంగాలకు చెందిన ఈద రాంచందర్, పందిల్ల శ్యాం సుందర్, కెఎస్ వాసు, డాక్టర్ జి.రమేష్ బాబు, డొంకెన రవి, శ్రీనిధి, జి.మోహన్, బోడకుంట వెంకటరాజం, తిప్పబత్తిని అంజయ్య, గంధం శ్రీనివాస్, కొమ్ము అశోక్ తదితరులకు నల్ల వజ్రం కీర్తి పురస్కారం, ఉగాది పురస్కారాలను అందజేశారు. అనంతరం ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఘంటాడి కృష్ణ సంగీత విభావరి, కళాకారుల నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ఇంకా ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు కవ్వంపల్లి స్వామి, దామెర శంకర్, మేజిక్ రాజా, దయా నర్సింగ్, చంద్రపాల్, చీకటి అంజయ్య, కనకం రమణయ్య, చల్లా ప్రవీణ్, గజెల్లి రాజలింగు, పెద్దుల్ల శ్రీనివాస్, నర్సయ్య, పలు జిల్లాలకు చెందిన పురస్కార, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

# బిజెపి సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి.

**– బిజెపి రాష్ట్ర నేతలు రంజిత్ మోహన్, పో రెడ్డి శ్రీధర్, రాణి రుద్రమ**

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మార్చి 29** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి జోన్ లో పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ కార్యక్రమం బిజెపి సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర ప్రశిక్షణ కమిటీ సభ్యులు రంజిత్ మోహన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పో రెడ్డి శ్రీధర్, రాణి రుద్రమ పిలుపునిచ్చారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ లో భాగంగా వెస్ట్, కొత్తపల్లి జోన్ , కొత్తపల్లి రూరల్ బిజెపి శ్రేణుల రెండు రోజుల శిక్షణ శిబిరం కొత్తపల్లి లోని తేజస్ డిఫెన్స్ , జూనియర్ కళాశాలలో జరిగింది. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా వక్తలుగా హాజరైన వారు మాట్లాడుతూ బలమైన బిజెపి సిద్ధాంతంతోనే నేడు పార్టీ తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. పార్టీని బూతు స్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై , ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేయాలన్నారు. ఆదివారం శిక్షణ శిబిరం ముగిసిన అనంతరం పార్టీ శ్రేణులు ప్రధాని మోడీ 132 వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.





ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , గుజ్జ శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు కార్పొరేటర్ వాసాల రమేష్ , జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి కొత్తపల్లి జోన్ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్ రావు, వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్ రెడ్డి, కొత్తపల్లి రూరల్ మండలాధ్యక్షుడు కుంట తిరుపతి లతో పాటు బిజెపి కార్పోరేటర్లు, సర్పంచులు, ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఆధ్యాత్మిక విజ్ఞాన జ్యోతి పురస్కారం అందుకున్న డాక్టర్ నాగుల సత్యం గౌడ్

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ మార్చి 29** హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రజాకవి, తత్వవేత్త, బ్రహ్మశ్రీ ఆధ్యాత్మిక విశ్వగురువు డాక్టర్ నాగుల సత్యం గౌడ్ కి జాతీయస్థాయి "ఆధ్యాత్మిక విజ్ఞాన జ్యోతి" పురస్కారం ఘనంగా ప్రదానం చేశారు. మానవ విలువల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తూ, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా, రచయితగా, అంతర్జాతీయ స్థాయి వరల్డ్ రికార్డు అవార్డు గ్రహీతగా పేరుగాంచిన సత్యం గౌడ్ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో తెలుగు వెలుగు సాహితీ వేదిక, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సంస్థల వ్యవస్థాపకులు పోలోజు రాజకుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ముఖ్య అతిథులుగా విశ్వకళ విరాట్ డాక్టర్ వంగల శాంతి కృష్ణ చార్య, ప్రముఖ హాస్యనటుడు ఆర్.ఎస్. నంద, సామాజికవేత్త మల్లికార్జున్, సాజనాటి గుంటుక రాధిక,





ప్రముఖ న్యాయవాది ఏ. కిరణ్ కుమార్, ఎడిటర్ బిడ్డల ప్రశాంత్, కవి వైరాగ్యం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అతిథులు సత్యం గౌడ్ పట్టు శాలువాలు కప్పి, మెడల్ ధరింపజేసి, ఉగాది జ్ఞాపిక అందించి సత్కరించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు ఆయన ఆధ్యాత్మిక సేవలు, రచనలు, సామాజిక కార్యక్రమాలు అమూల్యమైనవని కొనియాడారు. సమాజానికి మార్గదర్శకుడిగా, విలువలను బోధించే వ్యక్తిగా ఆయన కృషి ప్రశంసనీయమన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ సత్యం గౌడ్ మాట్లాడుతూ ప్రతి మనిషి మనసును నిర్మలంగా ఉంచుకొని ప్రశాంత జీవితం గడపాలని సూచించారు. సమాజంలో పరస్పర సహకారం, మానవత్వం పెంపొందించుకోవాలని, ఆధ్యాత్మిక చింతనతో జీవించాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు, సామాజికవేత్తలు, గురువులు, కళాకారులు, కవులు, రచయితలు, నృత్య కళాకారులు, టీవీ ఆర్టిస్టులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్ధార్థ పాఠశాలల అంతర్గత చదరంగం పోటీలకు విశేష స్పందన.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మార్చి 29** కరీంనగర్ నగరంలోని భగత్ నగర్ సిద్ధార్థ పాఠశాలలో సిద్ధార్థ పాఠశాలల అంతర్గత చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. ఆదివారం జరిగిన పోటీలో 80 మంది విద్యార్థులు పాల్గొని వారి మేధాశక్తిని చాటారు. ఈ సందర్భంగా సిద్ధార్థ పాఠశాలల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ చదరంగం ఆటతో విద్యార్థులకు మేధాశక్తి ఏకాగ్రత పెరుగుతుందని అందుకు చదరంగం క్రీడ నేర్చుకునేటట్టు పిల్లలను చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. చదరంగం ఆటలో ఎంతోమంది కరీంనగర్ కు చెందిన విద్యార్థులు నేషనల్ , ఇంటర్నేషనల్ క్రీడాకారులుగా ఉన్నారని అందుకు ప్రోత్సహిస్తున్న జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు కంకటి కనకయ్య ,అకాడమీ సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్ ను ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి సీనియర్ కోచ్ కంకటి అనూప్ కుమార్, కరీంనగర్ డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శులు తాటి పెల్లి సతీష్ బాబు, కంకటి సుజన్ కుమార్, చీఫ్ ఆర్బిటర్ మార్క అనిల్, కోచ్ లు తరుణ్,అభిరామ్, రేవిక్, పృధ్వి, విశాల్, బి .జీవన్ , ఆర్ ,నరేన్ క్రీడాకారులు, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.





# దళితుల పట్ల కౌశిక్ రెడ్డికి వివక్ష తగదు: ప్రణవ్

**– తీవ్ర విమర్శలు సీనియర్ దళిత ఎమ్మెల్యే పట్ల కౌశిక్ రెడ్డి ప్రవర్తన సిగ్గుచేటు**
**– వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్**

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ మార్చి 29** హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. దళితుల పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ కౌశిక్ రెడ్డిపై హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు దశాబ్దాలపాటు రాజకీయాల్లో విశేష అనుభవం కలిగిన సీనియర్ దళిత నాయకుడు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల శాసనసభ వేదికగా కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు పూర్తిగా అసభ్యకరమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.

ప్రజల ముందే, ముఖ్యంగా అసెంబ్లీ వంటి గౌరవప్రదమైన వేదికపై ఒక సీనియర్ దళిత ప్రజాప్రతినిధిని అవమానించడం అనేది కేవలం వ్యక్తిగత దూషణ మాత్రమే కాకుండా దళిత సమాజాన్ని అవమానించే చర్యగా ఆయన అభివర్ణించారు. ఇలాంటి ప్రవర్తన ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే విధంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



కౌశిక్ రెడ్డి గతంలో కూడా దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేసిన ప్రణవ్, ఇది ఒక్కసారిగా జరిగిన ఘటన కాదని, అతని ప్రవర్తనలో భాగమేనని ఆరోపించారు. పదేపదే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా ఆయన తన తీరు మార్చుకోకపోవడం బాధాకరమని అన్నారు.

ఇటీవల అసెంబ్లీలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, "ఇన్ని రోజులు గల్లీలో జరిగిన వివాదాలు ఒకవైపు అయితే, ఇప్పుడు అసెంబ్లీ వేదికగా ప్రజల ముందే హుజురాబాద్ ప్రజల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం చాలా దురదృష్టకరం" అని మండిపడ్డారు. దళితుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న ప్రజాప్రతినిధులు, ఆ బాధ్యతను మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని ఆయన స్పష్టం చేశారు. వెంటనే కౌశిక్ రెడ్డి తన వ్యాఖ్యలకు, ప్రవర్తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆందోళనలు చేపట్టడమే కాకుండా, ప్రజాస్వామ్య పద్ధతుల్లో కౌశిక్ రెడ్డి చర్యలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# నంది అవార్డు అందుకుంటున్న సీనియర్ జర్నలిస్టు యేబూసి శ్రీనివాస్

- సీనియర్ జర్నలిస్ట్ యేబూసి శ్రీనివాస్ కు
- తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ నంది అవార్డు అందజేత

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మార్చి 29** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏ బూసి శ్రీనివాస్ తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ ప్రతిష్టాత్మకమైన నంది అవార్డును అందుకున్నారు.



సామాజిక, పత్రిక సేవా రంగంలో చేసిన కృషికి తెలుగు వెలుగు సాహితీ వేదికజాతీయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోతెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు2026 భాగంగాతెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ నంది అవార్డును ఆదివారం కరీంనగర్ ని ఫిలిం భవన్ లో సకల కళా రత్న , ఉగాది పురస్కారాల చైర్మన్ యాదగిరి గౌడ్, ముఖ్యఅతిథి శాంతి కృష్ణ ఆచార్య, ప్రముఖ హాస్య నటులు ఆర్ఎస్ నందం చేతుల మీదుగా అందుకున్నారు. జాతీయపురస్కారాల ప్రదానోత్సవంకరీంనగర్ పట్టణంలో ని ఫిల్మ్ భవన్లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు , సామాజికవేత్త ,సహాయ సలహాదారు గూట్ల రాజ మల్లయ్య, తెలుగు వెలుగు సాహితీ వేదిక ముఖ్య అతిథులు, ప్రపంచ ప్రఖ్యాత ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత శాంతి కృష్ణ సినీనటి గుంటుక రాధిక, కిరణ్ కుమార్ ,అద్దంకి నాగరాజు ,వంగల శాంతి కృష్ణ, ఆచార్య పోలోజు రాజ్ కుమార్, పొడిచెట్టి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించిన వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పోలీసులు

**– అర్ధరాత్రి వేళలో ఎటువంటి అనుమతులు లేకుండా బస్వాపూర్ గ్రామపంచాయతీ పంతులు పల్లి గ్రామం నుండి అక్రమ ఇసుక రవాణా**
**– అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని రాత్రిపూట తనిఖీలు నిర్వహించనున్న పోలీస్ శాఖ సిబ్బంది**
**– అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం**
**– తూప్రాన్ డిఎస్పి జై నరేందర్ గౌడ్**

**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మార్చ్ 29** మెదక్ జిల్లావెల్దుర్తి మండలపోలీస్ స్టేషన్ పరిధిలో గత శనివారం నాడు అర్ధరాత్రిసమయంలో పంతులపల్లి – – బస్వాపూర్ గ్రామ శివారులో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను వెల్దుర్తి పోలీసులు గుర్తించి అడ్డుకున్నారు. అనంతరం ఆ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని ఎల్దుర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అనుమతులు లేకుండా ఇసుకను తవ్వడం, తరలించడం వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం కలగడంతో పాటు పర్యావరణానికి కూడా హాని కలుగుతోంది. ఈ నేపథ్యంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు





చేసి, రాత్రి పూట పోలీస్ శాఖ సిబ్బందితనిఖీలనునిర్వహిస్తున్నాము. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వాహనాలను స్వాధీనం చేసుకొని, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాము. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకం లేదా రవాణా చేసిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలకు గురవుతారని ప్రజలకు హెచ్చరిస్తున్నాము. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇష్టానుసారంగా అక్రమ ఇసుక రవాణా అక్రమార్కులు వారి ఇష్టానుసారంగా ఇసుకను హల్దీ వాగు నుండి ఇతర మండలాల గ్రామాలకు తరలిస్తున్నారని తమకు సమాచారాలు వస్తున్నాయని అలాంటి అక్రమ ఇసుక రవాణాలను చేస్తే చేసిన వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవడం జరగడమే కాకుండా వాహనదారులపై వాహనంపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు అసలైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారునికి ఇసుక రవాణా జరగడం లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న అక్రమార్కులు ఇతర గ్రామాలకు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారని ఎన్నో ఆరోపణలు పలువురు చేస్తూ రెవెన్యూ శాఖకు పోలీస్ శాఖకు ఫిర్యాదులు చేస్తున్నారని ఎటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఇండ్ల కోసం ఇసుకను రవాణా చేయకుండా అక్రమంగా ఇతర మండలాలకు గ్రామాలకు రవాణా చేసిన వారిపై చట్టపరంగా కచ్చితంగా చేయను తీసుకోవడం జరుగుతుందని పత్రిక ముఖంగా తెలియజేశారు

కరపత్రం తెలుగు దిన పత్రిక
సోమవారం మార్చి 30, 2026

## భగత్ నగర్ హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా చిన్నారుల 'గజ్జె పూజ' కార్యక్రమం




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ మార్చి 29**
ముఖ్య అతిథులుగా హాజరైన నగర మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు.నగరంలోని భగత్ నగర్ హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో చిన్నారుల 'గజ్జె పూజ' కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. 12వ డివిజన్ కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ వేణు ఆధ్వర్యంలో, ప్రముఖ నృత్య కళాకారిణి సమక్షంలో ఈ వేడుకను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ , రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శనలను తిలకించి, వారిని సాదరంగా అభినందించారు. భారతీయ సంస్కృతిని, కళలను చిన్నతనం నుంచే అభ్యసించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు , స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జమ్మికుంట మరియు హుజురాబాద్ పట్టణ ప్రజలకు ముఖ్య ప్రకటన




జమ్మికుంట మరియు హుజురాబాద్ పట్టణాలు మరియు పరిసర ప్రాంతాల ప్రజలకు న్యూరో సేవలను అందిస్తూ, మీ అందరి ఆదరణతో పాటు మిత్రులు, శ్రేయోభిలాషుల సహకారంతో విజయవంతంగా మూడు సంవత్సరాలు పూర్తి చేసుకొని, నాలుగవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న,
- జమ్మికుంట మరియు హుజురాబాద్ పట్టణాల్లో మొట్టమొదటి, ప్రతిరోజూ న్యూరో వైద్య సేవలు అందిస్తున్న ఏకైక న్యూరో సెంటర్ --- అమృత న్యూరో హాస్పిటల్ ఆధ్వర్యంలో

తేదీ: 31-03-2026 (మంగళవారం)
- ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును

ఈ క్యాంపులో భాగంగా:
- OP సేవలు పూర్తిగా ఉచితం
- షుగర్ పరీక్ష పూర్తిగా ఉచితం
- జుజ+ పూర్తిగా ఉచితం
- రక్త పరీక్షలపై 30% తగ్గింపు
- నరాల పరీక్షలు (NCS & EEG)పై 30% తగ్గింపు
- మందులపై 20% తగ్గింపు

కావున పేద, మధ్యతరగతి మరియు అన్ని వర్గాల ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి.ఈ విషయాన్ని అమృత న్యూరో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎల్క. దేవేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.
**మరిన్ని వివరాలు సంప్రదించండి**
**అమృత న్యూరో హాస్పిటల్, వీణవంక రోడ్, శివాలయం ఎదురుగా**
**ఫోన్: 9866078934.**

## నంది అవార్డును అందుకుంటున్న టంగుటూరి రాజకుమార్




**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మార్చి 29**
తెలంగాణ ఉద్యమకారుడు టంగుటూరి రాజ్ కుమార్ కు తెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ నంది అవార్డు అందజేత జమ్మికుంట పట్టణానికి చెందిన టంగుటూరి రాజ్ కుమార్ తెలంగాణ ఉద్యమకారులు, సామాజిక సేవ రంగములోతెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ ప్రతిష్టాత్మకమైన నంది అవార్డు అందుకున్నారు.తెలుగు వెలుగు సాహితీ వేదికజాతీయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలోతెలుగు వెలుగు జాతీయ ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు2026 భాగంగాతెలుగు వెలుగు జాతీయ ఉగాది పురస్కార్ నంది అవార్డును ఆదివారం కరీంనగర్ ని ఫిలిం భవన్ లో సకల కళా రత్న , ఉగాది పురస్కారాల చైర్మన్ యాదగిరి గౌడ్ చేతుల మీదుగా అందుకున్నారు.జాతీయపురస్కారాల ప్రదానోత్సవంకరీంనగర్ పట్టణంలో ని ఫిల్మ్ భవన్లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటులు ఆర్ఎస్ నంద, సినీనటి గుంటుక రాధిక, కాసుల కిరణ్ కుమార్ ,అద్దంకి నాగరాజు ,వంగల శాంతి కృష్ణ, ఆచార్య పోలోజు రాజ్ కుమార్, పొడిచెట్టి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంటలో 'అమ్మకు అక్షరాలు' పరీక్ష ఘన విజయం
# మహిళా విద్యాభివృద్ధికి మరో ముందడుగు




**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మార్చి 29**
జమ్మికుంట పట్టణం లో మహిళల అక్షరాస్యతను పెంపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన "అమ్మకు అక్షరాలు" కార్యక్రమం భాగంగా ఆదివారం నిర్వహించిన ఎన్ఐఎస్ పరీక్ష విజయవంతంగా జరిగింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అభ్యాసకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ విద్యా నైపుణ్యాలను పరీక్షించుకున్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా, శ్రద్ధతో సాగడం విశేషం.
ఈ పరీక్షకు ముఖ్య అతిథిగా 22వ వార్డు కౌన్సిలర్ మంద రాధ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి, పరీక్ష నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు చదువులో ముందుకు రావడం సమాజ పురోగతికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి మహిళ చదువుకుంటే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతుందని, అక్షరాస్యతతో మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.
తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారత లక్ష్యంగా జిల్లా గ్రామీణ విద్యాశాఖ ఆధ్వర్యంలో, జిల్లా యోజన సమన్వయంతో అక్టోబర్ నెల నుండి వంద రోజులపాటు "అమ్మకు అక్షరాలు" కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో చదువు రాని మహిళలకు అక్షరాస్యత కల్పించేందుకు ప్రతి పది మందికి ఒక వాలంటీర్ను నియమించి వారికి అక్షర జ్ఞానం, లెక్కలు, ప్రాథమిక విద్యను నేర్పించారు. గ్రామ స్థాయిలో వాలంటీర్లు నిత్యం కృషి చేసి మహిళల్లో చదువుపై ఆసక్తి పెంచినట్లు తెలిపారు.
ఈ రోజు నిర్వహించిన పరీక్ష మహిళలలో నేర్చుకున్న విద్యను అంచనా వేసే కీలక దశగా నిలిచిందని, పరీక్షల ద్వారా వారి నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని అన్నారు. చదువు ఉన్నప్పుడే మనకు గౌరవం, గుర్తింపు లభిస్తుందని, అందరూ నిరంతరం విద్యను కొనసాగించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ఆర్పీలు కలిసి కౌన్సిలర్ మంద రాధను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏఎల్ఎఫ్ ఓబీ గుల్లి తిరుమల, ఆర్పీ రామగిరి ఉమ, ఎల్ఎఫ్ ఆర్పీ సరళతో పాటు ఇతర మహిళా సంఘాల ప్రతినిధులు, వాలంటీర్లు, అభ్యాసకులు పాల్గొన్నారు.
పరీక్ష అనంతరం అభ్యాసకులందరిలో ఉత్సాహం కనిపించగా, వారు తమకు లభించిన విద్యా అవకాశంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడమే కాకుండా, స్వయం ఆధారిత జీవనానికి దారి చూపుతోందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.
మొత్తానికి "అమ్మకు అక్షరాలు" కార్యక్రమం ద్వారా జమ్మికుంట మండలంలో మహిళలలో విద్యా చైతన్యం పెరిగి, సమాజంలో మార్పుకు నాంది పలుకుతోందని చెప్పవచ్చు.

# నిరక్షరాస్యత లేని డివిజన్ గా తీర్చిదిద్దుదాం....

**- మహిళల విద్యే అభివృద్ధికి ప్రతీక**
**- త్వరలో డివిజన్లో ఉన్న నిరక్షరాస్య మహిళలందరికీ సాయంత్రం పాఠశాల ఏర్పాటు చేస్తా..**
**- సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య**



**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మార్చి 29:**
రామగుండం కార్పొరేషన్ పరిధి 41వ డివిజన్లో ఉల్లాస పథకంలో భాగంగా ఈరోజు నిరక్షరాస్య మహిళలకు అక్షరాస్యతను నేర్పించడంతోపాటు ఈరోజు మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్ష కార్యక్రమానికి ఆ డివిజన్ కార్పొరేటర్ సిపిఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మెప్మా సిఓ శమంతక మణితో కలిసి సూర్య గారు మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్లో 41వ డివిజన్ అన్నింటికంటే భిన్నమైన డివిజన్ గా అభివృద్ధి చేయడంలో మహిళా సోదరీమణులు సహకరించాలని కోరారు. ఎక్కడైతే మహిళలు ఎక్కువ శాతం విద్యను అభ్యసించి అక్షరాస్యత కలిగిన మహిళలు ఉంటారో ఆ ప్రాంతం అన్ని ప్రాంతాల కంటే ఎక్కువ అభివృద్ధి చెందుతుందని అందుకోసమని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అండర్స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ పథకం ద్వారా వీలైనంతమంది నిరక్షరాస్య మహిళలు విద్య నేర్చుకోవాలని సూర్య అభిప్రాయపడ్డారు. ఒక డివిజన్ అభివృద్ధి అంటే ఆ డివిజన్లో మౌలిక సదుపాయాల కల్పన కాకుండా నిరక్షరాస్యులకు అక్షరాస్యత కల్పించడం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లాంటి పనుల వల్ల కూడా డివిజన్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. సమాఖ్య సంబంధించిన ఆర్పీలతో మాట్లాడుతూ మన డివిజన్ కు సంబంధించిన నిరక్షరాస్యుల జాబితా తయారు చేయాలని, వారందరికీ త్వరలో ఒక పాఠశాలను ఏర్పాటు చేసి రెండు నెలలపాటు తన సొంత ఖర్చులతో డివిజన్లోని నిరక్షరాస్య మహిళలందరికీ విద్య నేర్పించడానికి ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా సూర్య మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు స్వర్ణలత, సరోజ, సుశీల, సభ్యులు దేవలక్ష్మి, రాధా, ప్రమీల, సురేఖ, కళావతి, లక్ష్మీ, పోచమ్మ, సమ్మక్క, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య సీబీఎస్ఈ ఐపీఎల్ ఐసి పాఠశాలలో ఘనంగా రెండవ వార్షికోత్సవ వేడుకలు




**కరపత్రం ప్రతినిధి కరీంనగర్:**
కరీంనగర్ పట్టణంలోని చింతకుంటలో ఉన్న శ్రీ చైతన్య సీబీఎస్ఈ ఐపీఎల్ ఐసి బ్రాంచ్లో రెండవ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ రాజుకుమార్ ఆచార్య సభాధ్యక్షత వహించి, ముఖ్య అతిథులను వేదికపైకి ఆహ్వానిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం, అంబాల ప్రసాద్, ట్రాఫిక్ సీఐ సంజీవ్, 15వ డివిజన్ కార్పొరేటర్ సాయి జ్యోతి విష్ణు, ట్రస్మ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు హాజరై కార్యక్రమానికి విశిష్టతను తీసుకువచ్చారు. అదేవిధంగా కరీంనగర్ జోన్ ఏజీఎం రాజు, మంచిర్యాల జోన్ ఏజీఎం అరవింద్ రెడ్డి, ఆపరేషన్స్ ఏజీఎం సదాశివ రెడ్డి, స్టేట్ అకాడమిక్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ జయరాజు, జోనల్ అకాడమీ కోఆర్డినేటర్ ప్రవీణ్ , ఏవో శ్రీ హరికృష్ణ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు, నర్సరీ నుండి తొమ్మిదవ తరగతి వరకు ఉన్న విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించారని ప్రశంసించారు. విద్యార్థులలో విద్యతో పాటు మానసిక, శారీరక అభివృద్ధి కూడా సమానంగా ఉండాలని సూచించారు. చదువులతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీతం, నృత్యం వంటి రంగాలలో విద్యార్థులు ప్రతిభ కనబరచడం అభినందనీయం అని పేర్కొన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ, శ్రీ చైతన్య విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా ప్రతి రంగంలోనూ ప్రతిభ చూపుతున్నారని తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలు మరియు ఆల్ ఇండియా స్థాయి పోటీ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థులు అగ్రస్థానంలో నిలుస్తున్నారని వెల్లడించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఉత్తమ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని అందించేందుకు సంస్థ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతకుంట ప్రైమరీ ప్రిన్సిపల్ నీలిమా రావు, ఇతర బ్రాంచ్ ప్రిన్సిపల్స్ సుమన్, కుమార్, రవీందర్ రెడ్డి, తిరుమల్, పద్మజ, శ్రీజ పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపల్ గోవర్ధన్, వివిధ బ్రాంచ్ల డీన్స్, జోనల్ పీఈటీలు శ్రీకాంత్, సాగర్, ఔట్సోర్సింగ్ జోనల్ ఇన్చార్జ్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు సుమారు 7 బ్రాంచ్ల నుండి 5000 మందికి పైగా విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, సంగీత విందులు, యోగ ప్రదర్శనలు, సైన్స్ మోడల్స్ ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వెల్దుర్తి మండల కేంద్రంలోఏఎన్ఎం గా పనిచేస్తున్నరజిని వేధింపులకు గురిచేసిన వైద్యులరాలుల పై చర్యలు తీసుకోవాలని

- **రజనీ భర్త నర్సింగ్ రావు వెల్దుర్తి ఎస్సై రాజుకుఫిర్యాదు**
- **పట్టించుకోని డిఎంహెచ్వో సిబ్బంది**
- **ఇష్టానుసారంగా వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల అధికారం**
- **సమయ పాలన పాటించని వైద్యురాళ్ళు**
- **ప్రభుత్వ ఆసుపత్రిలో ఇష్టానుసారంగా ప్రథమ చికిత్సలు**
- **రోగులపై సదరుగా వారికి ఇష్టం వచ్చినట్టుగా దృశప్రచారాలుగా మాట్లాడు తు రోగులను అనుమానించడంతో**
- **రోగులు ప్రభుత్వ వైద్యశాల రాలేకపోతున్న వైనం**




**కరపత్రం ప్రతినిధి వెల్దుర్తి మాసాయిపేట మార్చి 29**
ఏఎన్ఎం రజిని వేధింపులకు గురిచేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలని రజనీ భర్త నర్సింగ్ రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మెదక్ జిల్లా వెల్దుర్తి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న రజిని ఈనెల 27న ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శిరీష, సౌజన్య మానసికంగా వేధించడం వల్ల తన భార్య ఆత్మహత్య ప్రయత్నం చేస్తుందని రజినిభర్త నర్సింగ్ రావు తెలిపారు. ఆత్మహత్య ప్రయత్నంకు కారకులైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఏఎన్ఎం రజిని ఆరోగ్య పరిస్థితి నిలకడ ఉందని ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నర్సింగ్ రావు, వెంకటరమణ, సుమన్, ఏఎన్ఎం 2 మంజుల, అనిల్ కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.